నలిగిపోతున్న ప్రాణాలు

- జీడిమెట్ల సమీపంలో రోడ్డుపై నడచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మరణించారు.
- నిజాం కళాశాల వద్ద రోడ్డు దాటుతూ కారు ఢీకొని ఓ విద్యార్థి దుర్మరణం చెందారు.
- తాజాగా హబ్సిగూడ వద్ద ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొట్టిన ఘటనలో పదో తరగతి విద్యార్థిని సాత్విక మృతి చెందడం నగరవాసులను ఉలికిపాటుకు గురిచేసింది.

ఈ మూడు ప్రమాదాలకూ వాహనాల అతివేగమే కారణంగా పోలీసులు గుర్తించారు. దీంతో రోడ్డెక్కాక్కలంటే జనం వణికిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నగర మధ్యలోకి భారీ వాహనాలు, లారీలు, ప్రయివేటు బస్సులు ప్రవేశిస్తున్నాయి. పోలీసు సిబ్బంది ఈ ఉల్లంఘనులపై చలానాలు రాయడం, ఫొటోలు తీసేందుకే పరిమితమవుతున్నారన్న విమర్శలున్నాయి.

నగరంలో ఈ ఏడాది 7 నెలల వ్యవధిలో సుమారు 200కు పైగా రహదారి ప్రమాదాలు జరిగాయి. సుమారు 25 మంది వరకు చనిపోయినట్లు తెలుస్తోంది.

మద్యం మత్తు.. అతివేగం.. ఎక్కువ ప్రమాదాలు అతివేగం, మద్యం మత్తులోనే జరుగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖైరతాబాద్ పైవంతెనపై వరుసగా జరిగిన ప్రమాదాల్లో ఒకరు చనిపోగా.. ఇద్దరుగాయపడ్డారు. ఇటీవల అబిడ్స్‌లో గొడవకు దిగిన ఇద్దరు బైకర్లను పోలీసులు పరీక్షించగా ఒకరు పగలే తాగినట్లు తేలింది.

ఇటీవల ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో 3 గంటల్లో 350 మందికి పైగా వాహనదారులు అపసవ్య దిశలో రాకపోకలు సాగిస్తూ పట్టుబడ్డారు. 60 ప్రాంతాల్లో వాహనదారులు అపసవ్య దిశలో ప్రయాణం సాగిస్తున్నట్లు పోలీసులు నివేదిక రూపొందించారు.

18 నుంచి 31కి చేరినా.. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు 'మెగాసిటీ' పోలీసింగ్‌లో భాగంగా హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉన్న 18 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లను 31కు పెంచారు. రెండు జోన్లను మూడు జోన్లకు చేర్చారు. ట్రాఫిక్ డీసీపీలు ముగ్గురు, ఏసీపీలు 11 మంది, సిబ్బంది 1800 మందికి పైగా కేటాయించారు. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించాలనే లక్ష్యంతో రాణాలు పెంచినా పరిస్థితిలో మార్పు లేదు.

ఈనాడు, హైదరాబాద్

పట్టుపట్టాలి.. చదువులో రాణించాలి

కార్వాన్‌లోని కుల్సంపుర ప్రభుత్వ పాఠశాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. – న్యూస్‌టుడే, కార్వాన్

ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణకు చర్యలు అవసరం

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: దళిత, గిరిజనులపై లాకప్‌లలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్న పోలీసులపై తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ కోరారు. శనివారం సుందరయ్య కళా నిలయంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో.. 'ఎస్సీ, ఎస్టీలపై నేటికీ ఆగని దాడులు' అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళితులు, గిరిజనులపై నమోదయ్యే కేసుల విషయంలో పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలపై దాడులను నియంత్రించేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రొ.లక్ష్మణ్, డీబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ గ్లోబల్ గోయింగ్' సదస్సు 20న

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: "తెలంగాణ గోయింగ్ గ్లోబల్" పేరుతో తెలంగాణ స్టాట్‌కాన్ 2024ను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ వెల్లడించింది. ఈ నెల 20న హెచ్‌ఐసీసీలో సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపింది. ఇందులో సీఎం పలు విధానపరమైన నిర్ణయాలను ప్రకటించే అవకాశాలున్నాయని క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్ మురళీకృష్ణారెడ్డి, అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్‌రెడ్డిలు శనివారం ఓ సమావేశంలో తెలిపారు. భూముల ధరల సవరణకు తాము వ్యతిరేకం కాదని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించాలని కోరారు. ప్రస్తుతమున్న 7.5శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలను 5శాతానికి తగ్గించాలని, మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుంటే 4శాతం మాత్రమే రిజిస్ట్రేషన్ ఛార్జీలుంటాయన్న ప్రకటనలు ఉంటాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటును స్వాగతిస్తున్నామని తెలిపారు. క్రెడాయ్ అధ్యక్షుడు ఎలెక్ట్ ఇంద్రాసేనారెడ్డి, తెలంగాణ సెక్రటరీ జి.అజయ్, ఉపాధ్యక్షులు పాడురంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

జల జయహే

హుస్సేన్‌సాగర్‌లో ఎగసిపడుతున్న ఫౌంటెయిన్ నీటి ధారకు జాతీయ జెండాను ఎగరేసినట్లుగా కనిపిస్తూ ఇలా కనువిందు చేస్తోంది.

సవాలుగా మారుతున్న యాంటీమైక్రోబియల్ నిరోధకత

సదస్సు ప్రారంభిస్తున్న అతుల్‌గోయల్, సునీత నర్రెడ్డి, ఎం.వర్గీస్, సంగీతరెడ్డి, వసంత్ నాగ్వేకర్

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ వ్యాప్తంగా యాంటీమైక్రోబియల్ నిరోధకత పెనుసవాలుగా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. అవసరం లేకపోయినా యాంటీబయోటిక్స్ వాడడం వల్ల శరీరంతో వాటి నిరోధకత పెరిగి అనంతరం మందులు వాడినా వ్యాధులు తగ్గడం లేదని తెలిపారు. క్లినికల్ ఇన్‌ఫెక్షన్ డిసీజెస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో శనివారం నిర్వహించిన సదస్సులో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అతుల్ గోయల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అత్యధిక మరణాలకు యాంటీమైక్రోబియల్ నిరోధకత, జీవనశైలి వ్యాధులే కారణమన్నారు. అపోలో ఆసుపత్రుల జాయింట్ డైరెక్టర్ సంగీతారెడ్డి, సీఐడీఎస్ అధ్యక్షుడు డాక్టర్ జార్జ్ ఎం. వర్గీస్, ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్ సునీత నర్రెడ్డి, సీఐడీఎస్ కార్యదర్శి వసంత్ నాగ్వేకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి: డీజీపీ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీజీపీ జితేందర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశం, సీపీ శ్రీనివాసరెడ్డి తదితరులు

కార్వాన్, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే డ్రగ్స్, ర్యాగింగ్‌ల జోలికి ఎవరూ పోవద్దని డీజీపీ డా.జితేందర్ సూచించారు. శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌ఏఎఫ్‌ఏ వర్సిటీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు బానిసలైతే విద్యకు దూరమవటంతో పాటు జీవితం దుర్భరమవుతుందన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. ర్యాగింగ్, డ్రగ్స్ లాంటి దురలవాట్లు కళాశాలల్లోకి తొంగి చూడకుండా ప్రిన్సిపాళ్లు, యాజమాన్యం నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో యాంటీ నార్కొటిక్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.ఆర్. లింబాద్రి, నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి ఉన్నతాధికారులు శ్రీదేవసేన పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి మరో కొత్త కారు

కారును ఆవిష్కరిస్తున్న గోవర్ధన్ రెడ్డి, కవిత రెడ్డి, సీఈవో రాకేష్ కుమార్

బంజారాహిల్స్: మరో నూతన కారు మార్కెట్లోకి వచ్చింది. శనివారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 లోని సిట్రోయెన్ ఫ్రైడ్ మోటార్స్ సంస్థకు చెందిన షోరూమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారాస ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవితరెడ్డి పాల్గొని, సీఈవో జి. రాకేష్‌కుమార్‌తో కలిసి సిట్రోయెన్ బసాల్ట్ (ఎస్‌యూవి కూపే) వాహనాన్ని ఆవిష్కరించారు.

వినాయక మండపాలపై ఆంక్షల్లేవు.. వివరాలిస్తే చాలు

ఈనాడు, హైదరాబాద్: ప్రజాసహకారం, ప్రభుత్వశాఖల సమన్వయంతోనే ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించటం సాధ్యమవుతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో వినాయకచవితి వేడుకలు బంజారాహిల్స్ పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శనివారం వినాయకచవితి పండగ, ఊరేగింపు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై వివిధశాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. మరో వారం పదిరోజుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ నిర్వహణ కమిటీలతో అంతర్గత సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు వివరించారు. మండపాలకు ఎటువంటి ఆంక్షల్లేవని, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే వివరాలు సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. సెప్టెంబరు 17న మహానిమజ్జన ఘట్టం నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నిబంధనలు విధించట్లేదన్నారు. మండపాల ఏర్పాటు, ఊరేగింపు సమయాల్లో అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకే వివరాలు అందజేయాలన్నారు. హుస్సేన్‌సాగర్‌లో విగ్రహాల నిమజ్జనంపై న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగానడచుకుంటామన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషన్ ఆమ్రపాలి, నగర సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, అదనపు సీపీలు విక్రమ్‌సింగ్‌మాన్, విశ్వప్రసాద్, జాయింట్‌సీపీ(పరిపాలన) డాక్టర్ గజరావుభూపాల్, కలెక్టర్ అనుదీప్, జలమండలి ఎండీ కె.అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దోహదం

ప్రొఫెసర్ కోదండరాంను సత్కరిస్తున్న కొమురెల్లి తదితరులు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించి రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం తెలంగాణ ఉద్యమానికి దక్కిన గౌరవంగా తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అభివర్ణించింది. పెన్షనర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన నియామకం దోహదపడుతుందని అభిప్రాయపడింది. అసోసియేషన్ అధ్యక్షుడు కనకం కొమురెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. సూర్యకళ తదితరులు శనివారం ఎమ్మెల్సీని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సంఘం నేతలు సంఘం నేతలు ఎస్.వేణుగోపాలచారి, కె.లక్ష్మణ్‌రావు, ఎం.స్వర్ణకుమారి, కె.జానకి, జయసేనారెడ్డి, విశ్వనాథం, తాండవకృష్ణ, జి.యాదగిరి, పి.కమలాకర్‌రావు, సోమరాజు ఉన్నారు.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, R.R.DISTRICT, KUKATPALLI
O.S. Nos: 153 of 2023, 162 of 2023, 163 of 2023, 164 of 2023, 165 of 2023 & 183 of 2023

Between
Allada Kesava Rao &14 others ...Plaintiffs
AND
Boodati Lakshminarayana & 8 Other ...Defendants

WHEREAS my clients Sri.Allada Kesava Rao & 14 others have purchased **Commercial Space admeasuring 12207 sq.ft in Units T4,T5&T6 plus 12 Car parkings in the 3rd Floor of SAHITI SUDHA SQUARE, in the plots 17 to 22 & 30 to 36 in Ravi Enclave, in Survey No.54, in KONDAPUR VILLAGE, Serilingampalli Mandal, GHMC Circle, Ranga Reddy District.**

My clients filed Suits in Sept / October 2023, against the Defendants for Specific Performance of Agreement of Sale to direct the defendants to execute the Sale Deeds and were granted Ad Interim Injunction Orders 'ie' I.A.Nos.1057/2023, 1196/2023, 1193/2023, 1192/2023,1189/2023 & 1302/2023 restraining the Respondents and their men from alienating or encumbering the petition schedule property, effective from 31st day of October 2023, being extended periodically and is in force as on today. My clients are holding un interrupted physical position and enjoyment of the Suit Schedule property, having been delivered by **Boodati Lakshminarayana, Developer** & 8 Others. Hence General Public / Institutions are hereby cautioned to desist from entering any kind of transactions with regard to the above Suit Schedule Property with any one as the matter is subjudice. If they do so they are doing on their own risk and my clients are not responsible for the consequences, and not binding on them. The Suit Schedule Property is under lease to Big Fats Restaurants owned by Sri.Ramesh Gandru, S/o. Subba Rao & Smt. Sailaja Gandru W/o. Ramesh from 28th Oct'2022. If any third party act as LESSOR/ SUB LESSOR, make Sublease agreements with our tenants and encroach on the above schedule property (part/full) will be treated as contempt of Court Orders, action will be initiated.

Date:17-08-2024

I. Satya Prasada Rao & B.V. Sesha Veni
Advocates
Flat No. T1, Anjani's Urban Enclave,
Road No: 78, Jubilee Hills, Hyderabad, T.S

నేడు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత రిజిస్ట్రేషన్

సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక 'ఈనాడు పెళ్లి పందిరి' అన్ని కులాల వారికి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తోంది. నేడు ఆదివారం సోమాజిగూడలోని ఈనాడు కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రొఫైల్ నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, వారి కుటుంబీకులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారానూ చేసుకోవచ్చు. వధూవరుల బయోడేటా, ఫొటోలు **91543 40820, 80080 01686** నంబర్లకు వాట్సాప్‌లో పంపాలి. మరింత సమాచారం కోసం అవే నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శంషాబాద్, న్యూస్‌టుడే: స్వర్ణభారత్ ట్రస్ట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్, సీసీ టీవీ మరమ్మతు విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు చెందిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు నకలు కాపీలను శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99632 77544 నంబరులో సంప్రదించాలని సూచించారు.

మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత ఇస్తాం: సీతక్క

మాట్లాడుతున్న మంత్రి సీతక్క, చిత్రంలో జె.గీతారెడ్డి, సుధారెడ్డి, చైతన్య, సినీ నటి రెజీనా

రాయదుర్గం, న్యూస్‌టుడే: మహిళల సాధికారతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతకు ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాయదుర్గం సత్వా నాలెడ్జ్ సిటీలో డెమోక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో శనివారం రూరల్ వుమెన్స్ లీడర్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వనితలు రాజకీయ, ఇతర రంగాల్లో ముందుకు సాగుతుంటే నిరుత్సాహపరచి వెనక్కి లాగేందుకు యత్నించే వారుంటారని, వారిని లెక్క చేయకూడదన్నారు. మంత్రి అయ్యాక తానూ అలాంటివి ఎదుర్కొన్నానని తెలిపారు.

అఘాయిత్యాలు బాధాకరం..

మహిళలు ఆర్థిక ప్రగతి సాధిస్తూనే మరోవైపు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం, మన రాష్ట్రంలోని ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. మాజీ రాష్ట్ర మంత్రి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు జె.గీతారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సినీనటి రెజినా, డెమోక్రటిక్ సంఘ వ్యవస్థాపకుడు చైతన్య, సుధారెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్డుతో పోషకాహార లోపాలకు అడ్డుకట్ట

నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: నిత్యం గుడ్డు తినడం ద్వారా పోషకాహార లోపానికి చెక్ పెట్టొచ్చని ఏజీ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డా.పి.వి.సత్యనారాయణ సూచించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో దొరికే ప్రోటీన్‌గా గుడ్డును అభివర్ణించారు. అపోహలు వీడి అంతా గుడ్డును ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. శాస్త్రవేత్త డా. ఎన్.అరులప్ప మాట్లాడుతూ.. గుడ్డలో మంచి కొవ్వు ఉన్నందున కొలెస్ట్రాల్‌కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. 6 నెలల వయసు నుంచి 60 ఏళ్ల పైబడిన వారంతా తీసుకోవచ్చన్నారు. డా.మలిందర్ స్వామి మాట్లాడుతూ.. తాను శాకాహారినని, అయినా ప్రోటీన్ కోసం నిత్యం గుడ్డు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా నవంబరులో నిర్వహించే పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కరపత్రాన్ని విడుదల చేశారు. డా.భరత్, పి.జానకి, దుర్గాప్రసాద్, కేజీ ఆనంద్, డా.బాలస్వామి, డా.ఏజిల్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

యావత్ ప్రజానీకానికి ఇందుమూలముగా **"తెలియజేయునది"** ఏమనగా తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట మండలం, అలియాబాద్ గ్రామంలోని సర్వే నెం. 580/ఎ/2లో 12107.57 చ.మీటర్లు లేదా 14480 చ.గజాల విస్తీర్ణ భూమి (సదరు ఆస్తి)ని దాని యజమాని మెసర్స్ AGR ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ అమర్నాథ్ ఉప్పలంచ నుండి మా క్లయింటు కొనుగోలు చేయాలని యోచిస్తున్నారు.

సదరు ఆస్తిమీద అమ్మకం, మార్టిడి, లీజు, లైసెన్సు, ట్రస్టు, ధారణాధికారం, అనుభోగ హక్కు, వారసత్వం, స్వాధీనత, జప్తు, తనఖా, చార్జి, కానుక, లిస్‌పెండెన్స్ లేదా మరేవిధంగానైనా ఏదేని క్లెయిమ్‌గల వారందరూ లేదా ఎవరేని వ్యక్తి నేటి నుండి 7 **(ఏడు) రోజుల్లోగా** దిగువ తెలిపిన కార్యాలయ చిరునామాలోని దిగువ సంతకందారుకు అన్ని మద్దతు డాక్యుమెంట్ల కాపీలతో అట్టి విషయాన్ని లిఖితపూర్వకంగా దాఖలు చేయవల్సిందిగా విజ్ఞప్తి. లేనియెడల ఎట్టి క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు చట్టప్రకారం లేదా మరేవిధంగానైనా ఏదేని క్లెయిమ్ ఉన్నట్లైతే, అది క్లెయిమెంటు/లు వదులుకున్నదిగా మరియు /లేదా అట్టి క్లెయిమ్‌ను వినియోగించుకొనుటకు తన హక్కులు రద్దయినవిగా భావించబడుతుంది మరియు అట్టి క్లెయిమ్ మా క్లయింటును బద్ధుడ్ని చేయజాలదు మరియు సదరు అమ్మకం వ్యవహారంలో మా క్లయింటు ముందుకు సాగుతారు.

కె.ఉపేందర్ రెడ్డి, కె.విశ్వేశ్వర్ రెడ్డి, డి.రోజ బాల, అడ్వొకేట్స్,
1వ అంతస్తు, SVSKL మ్యాన్షన్స్, నెం. 3-6-369/ఎ/18, వీధి నెం.1,
హిమాయత్‌నగర్, హైదరాబాద్- 500029, మొబైల్: **9000988829.**

హైదరాబాద్. తేది: 18-08-2024

బంగ్లాదేశ్‌లోని హిందువులను రక్షించాలి

కొవ్వొత్తుల ర్యాలీలో వెంకటేశ్వర్‌రావు, ప్రతినిధులు

కాచిగూడ, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లోని హిందువుల ప్రాణాలను రక్షించడంతోపాటు భారత్‌కు రప్పించేలా కేంద్రం చర్యలు చేపట్టాలని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఐక్యరాజ్య సమితి సహకారం తీసుకోవాలని ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షాలను కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులను ఖండిస్తూ శనివారం రాత్రి కాచిగూడలోని మున్నూరు కాపు సంఘం నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొరుగుదేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో ఖండించాలని డిమాండ్ చేశారు. నేతలు హనుమంతరావు, శ్రీనివాస్, వినోద్‌కుమార్, రమేష్‌కుమార్, జ్ఞానేశ్వర్‌రావు, శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

కొలువులిస్తామని టోకరా

బిచాణా ఎత్తేసిన సాఫ్ట్‌వేర్ సంస్థ

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఉద్యోగం, శిక్షణ పేరుతో భారీగా డబ్బులు కాజేసిన ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ బిచాణా ఎత్తేసింది. బాధితులు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. పోలీసుల ధనం ప్రకారం.. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు మాదిశెట్టి వీర మాదాపూర్‌లోని అప్‌టౌన్ సైబరాబాద్ భవనంలో ఉన్న ఫ్రైడ్ హబ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో గతనెల 11న ఉద్యోగంలో చేరారు. దీనికి ఆయన ఆ సంస్థ నుంచి ఆఫర్ లేఖ అందుకున్నారు. శిక్షణతో పాటు ల్యాప్‌టాప్ కోసం సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.2.80 లక్షలు బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. సంస్థ నుంచి ఈ నెల ఆయన వేతనం అందుకోలేకపోయారు. ఈనెల 10 నుంచి సంస్థ కార్యాలయం మూసి ఉంది. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నిందితులు వందలాది మంది నిరుద్యోగుల నుంచి రూ.10 కోట్ల వరకు వసూలు చేసి ఉంటారని తెలుస్తోంది.

చికెన్ ధరలు			
ఫారంరేటు	100-00	డ్రెస్డ్	177-00
రిటైల్	122-00	స్కిన్‌లెస్	201-00

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్ – 500009.

RO-HYD/REC/GEN/303/2024-25 తేది: 17.08.2024

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

1. M/s సాబూ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3-6-476, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్ కోడ్-500029 మరొక చిరునామా: ఇ.నెం.7-1-698 & 643/1, భాను ఎన్‌క్లేవ్, ESI హాస్పిటల్ ప్రక్కన, ఎర్రగడ్డ, హైదరాబాద్, పిన్